నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 సంచిక: 306 | ఆదివారం,29 మార్చి 2026 | పేజీలు - 8 వెల : 3/-






మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం

# అడ్డుకుంటే.. శివతాండవం!

## హెచ్చరించిన సీఎం రేవంత్ రెడ్డి

- ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి భూమి పూజ
- ఎనిమిది ఎకరాల్లో ₹663 కోట్లతో గుడి పనులు
- 100 అడుగుల శివుడి విగ్రహం ఏర్పాటుకు చర్యలు
- హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి కాపాడుతాం
- ఇక్కడి మురుగునీరంతా నల్గొండకే వెళ్తోంది
- ఆ జిల్లా ప్రజలను రక్షించేందుకే ఈ ప్రాజెక్ట్

2

మూసీ నది ప్రక్షాళన అనివార్యమని, లేకపోతే హైదరాబాద్ మహానగరం మరో ఢిల్లీలా మారే ప్రమాదం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా ఆలయ నిర్మాణానికి సీఎం శ్రీకారం చుట్టారు. అలాగే.. చేవెళ్లలోని ఎన్కేపల్లి దగ్గర ఆధునిక గోశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా మంచిరేవుల వీరభద్రస్వామి ఆలయం వద్ద గోపూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణం భగవత్ కార్యంగా భావిస్తున్నానని అన్నారు. ముచుకుంద నదికి గొప్ప చరిత్ర ఉందని తెలిపారు. గతంలో గోదావరి, కృష్ణా జలాలను సద్వినియోగం చేసుకోలేకపోయామని, ఇప్పుడు ఆ జలాలను ఉపయోగించుకుంటున్నామని సీఎం పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవంపై అసత్య ప్రచారాలు,పెడార్థాలు తీస్తే శివతాండవం చేస్తామని హెచ్చరించారు. **వాస్తవ తెలంగాణ :**



# అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్




హైదరాబాద్: **వాస్తవ తెలంగాణ :** మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. అంతకుముందు అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విమర్శలు గుప్పించారు. పోలీసు, ఆర్టీసీ, బీసీ సంక్షేమంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి దగ్గరే హోం శాఖ ఉనప్పటికీ రాత్రింబవళ్లు కష్టపడే పోలీసులను అనేక ఇబ్బందులకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ పోలీసులను ఎంతో గౌరవించారని.. 40, 50వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేశారని అన్నారు. అలాగే, కొత్త కమీషనరేట్లు ఏర్పాటు చేయడంతో పాటు పోలీసులకు ఆరోగ్య భద్రత పథకాన్ని అమలు చేశారని గుర్తు చేశారు.

## పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు సూచించారు

(మిగతా 2లో..)

# రాఘువ కన్స్ట్రక్షన్స్ అంశంపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: **వాస్తవ తెలంగాణ :** అసెంబ్లీ సమావేశాలు వాడీవేడీగా జరుగుతున్నాయి. సభలో ప్రతిపక్షాలు లేవనెత్తిన రాఘువ కన్స్ట్రక్షన్స్ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాక్ష్యాధారాలతో సమాధానమిస్తూ, ఇప్పటికే ఆ సంస్థకు నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. రాష్ట్ర ఖజానాకు గండి కొడుతూ సాగే అక్రమ మైనింగ్ వ్యవహారాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో అత్యంత కఠినమైన వైఖరిని ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి ఎక్కడ గండి పడినా, ఖనిజ సంపద దోపిడీకి గురైనా తాము చూస్తూ ఊరుకోబోమని, అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మైనింగ్ శాఖ జరిపిన విచారణలో భాగంగా రాఘువ కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి భారీ మొత్తంలో పన్నులు వసూలు చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. సినరేజ్ ఛార్జీల కింద రూ. 1,52,97,825, అలాగే పర్మిట్ ఫీజు కింద రూ. 22,25,446 మొత్తాన్ని ప్రభుత్వం ఇప్పటికే ఆ సంస్థ నుండి కట్టించుకుందని ఆయన సభకు తెలిపారు. ఎవరైనా మంత్రుల పేర్లు చెప్పుకుని లేదా రాజకీయ పలుకుబడితో పన్నులు ఎగ్గొట్టాలని చూస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని, ఖజానాకు రావాల్సిన ప్రతి పైసాను వసూలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేయడంలో రాజీ పడేది లేదని ఈ సందర్భంగా ఆయన తేల్చి చెప్పారు.

# వేములవాడలో రాములోరి కళ్యాణం



వేములవాడ: **వాస్తవ తెలంగాణ :** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో శుక్రవారం శ్రీసీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, ఎస్పీ మహేశ్ బి గితే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సుమారు 50 వేల మంది సందర్శకులు హాజరవుతారని అంచనా వేసి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.



# మాటల్లోనే.. సీజ్ ఫైర్!

2

## కొనసాగుతున్న దాడులు

- అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో 36మంది ఇరానీయన్లు మృతి
- ప్రతికారంగా సౌదీ అరేబియా ఎయిర్ పోర్టుపై బాంబుల వర్షం
- భారీగా ఆస్తి నష్టం.. అమెరికా ఆయిల్ రవాణా విమానం ధ్వంసం
- 10 మంది అమెరికన్ సైనికులకు గాయాలు

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో పశ్చిమాసియా అగ్నిగుండంలా మారింది. 29 రోజులుగా వార్ జరుగుతోంది.. ఒకరిపై ఒకరు పట్టు సాధించాలని అత్యాధునిక ఆయుధాలతో పోరు చేస్తున్నారు..ఒక వైపు శాంతి మంత్రం పఠిస్తున్నా.. దాడులు ఆగడం లేదు.. తాజాగా అమెరికా, ఇజ్రాయెల్.. ఇరాన్ ఆర్మీ క్యాంపులపై జరిపిన దాడుల్లో 36 మంది ఇరానియన్లు మరణించారు.

**వాస్తవ తెలంగాణ :**

# బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు: టీఎంసీ, బీజేపీల మాటల యుద్ధం



హైదరాబాద్: **వాస్తవ తెలంగాణ :** బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం రసవత్తరంగా సాగుతోంది. అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ విమర్శలు-ప్రతివిమర్శలతో మాటల యుద్ధానికి దిగుతున్నాయి. బెంగాల్‌లోని రాణిగంజ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోడీ సర్కార్‌పై మమతా బెనర్జీ విమర్శలు గుప్పించారు. బెంగాల్‌ను నాశనం చేయాలని బీజేపీ చూస్తోందని మండిపడ్డారు. ప్రజల మధ్య అనవసర తగదాలను సృష్టించడానికి కుట్రలు చేస్తోందని ఆరోపించారు.మరో వైపు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ప్రతి విమర్శలు చేశారు. అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోల్‌కతాలో బీజేపీ 'ఛార్జ్ షీట్‌'ను ఆయన విడుదల చేశారు. 15 ఏళ్ల టీఎంసీ దుష్పరిపాలన, బెంగాల్‌ను ఆ పార్టీ అవినీతిమయంగా ఎలా మార్చిందనే విషయాలను ఆ ఛార్జ్ షీట్‌లో పేర్కొన్నారు. గత 15 ఏళ్లుగా బెంగాల్‌లో అవినీతి, బుజ్జగింపు రాజకీయాలు నడుస్తున్నాయని..శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. బెంగాల్‌లో మొత్తం 294 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఆయా స్థానాలకు ఏప్రిల్ 23,24 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. మే 4న ఎన్నికల ఫలితాలు వెలవడనున్నాయి.

- మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం

# అడ్డుకుంటే.. శివతాండవం!

## హెచ్చరించిన సీఎం రేవంత్ రెడ్డి



- ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి భూమి పూజ
- ఎనిమిది ఎకరాల్లో ₹663 కోట్లతో గుడి పనులు
- 100 అడుగుల శివుడి విగ్రహం ఏర్పాటుకు చర్యలు
- హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి కాపాడుతాం
- ఇక్కడి మురుగునీరంతా నల్గొండకే వెళ్తోంది
- ఆ జిల్లా ప్రజలను రక్షించేందుకే ఈ ప్రాజెక్ట్





**వాస్తవ తెలంగాణ :** మూసీ నది ప్రక్షాళన అనివార్యమని, లేకపోతే హైదరాబాద్ మహానగరం మరో ఢిల్లీలా మారే ప్రమాదం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా ఆలయ నిర్మాణానికి సీఎం శ్రీకారం చుట్టారు. అలాగే.. చేవెళ్లలోని ఎన్కేపల్లి దగ్గర ఆధునిక గోశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా మంచిరేవుల వీరభద్ర స్వామి ఆలయం వద్ద గోపూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణం భగవత్ కార్యంగా భావిస్తున్నానని అన్నారు. ముచుకుంద నదికి గొప్ప చరిత్ర ఉందని తెలిపారు. గతంలో గోదావరి, కృష్ణా జలాలను సద్వినియోగం చేసుకోలేకపోయామని, ఇప్పుడు ఆ జలాలను ఉపయోగించుకుంటున్నామని సీఎం పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవంపై అసత్య ప్రచారాలు,పెడార్థాలు తీస్తే శివతాండవం చేస్తామని హెచ్చరించారు

### నిత్యం జల ప్రవాహం ఉండేలా..

ఢిల్లీ మాదిరిగా హైదరాబాద్ కాలుష్య నగరంగా మారకూడదని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. మూసీ ప్రక్షాళన ఇప్పుడు చేసుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవన్నారు. నదులు కాలుష్యం కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మత సామరస్యానికి మూసీ వేదిక కానుందని పేర్కొంటూ.. ఉప్పల్‌నాగోల్ ప్రాంతంలో అద్భుతమైన చర్చి, పురానాపూల్‌లో మసీదు నిర్మిస్తామని వెల్లడించారు. అద్భుతమైన పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా మూసీని తీర్చిదిద్దుతామని, గోదావరి జలాలను మూసీకి తరలించి నిత్యం జల ప్రవాహం ఉండేలా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

### నల్లగొండ అల్లాడుతోంది..


హైదరాబాద్ కాలుష్యమంతా మూసీలో కలుస్తోందని, దీనివల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు ఫ్లోరైడ్‌తో అల్లాడుతున్నారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, అందుకే మూసీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని అన్నారు. కానీ, కొందరు రాజకీయ కారణాలతో పనులను అడ్డుకునేందుకు కోర్టుల్లో కేసులు వేస్తున్నారని, గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్లి అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు.

### ఆలయ నిర్మాణం ప్రత్యేకత..

చారిత్రక వీరభద్రస్వామి ఆలయ సమీపంలో ఓంకారేశ్వర ఆలయాన్ని నిర్మించనున్నారు. కర్నాటకలోని శృంగేరి శారదాపీఠం జగద్గురువుల సూచనలు, సలహాల మేరకు ఆలయ నిర్మాణ శైలిని రూపొందించారు. అత్యాధునిక హంగులతో ఆలయాన్ని నిర్మించనున్నారు. మొత్తం 8 ఎకరాల విస్తీర్ణంలో ₹663కోట్లతో ఓంకారేశ్వర స్వామి ఆలయం, ఇతర నిర్మాణాలను పూర్తి చేయనున్నారు. అలాగే 100 అడుగుల ఎత్తుతో శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ప్రణాళికలు రూపొందించింది. ఆలయం వద్ద 2వేల వాహనాలకు సరిపడా పార్కింగ్ వసతి కల్పించనున్నారు. అలాగే ఓంకారేశ్వరస్వామి ఆలయ గాలిగోపురం 100 అడుగుల ఎత్తున ఉండనుంది. గాలి గోపురం నుంచి లోపలికి వెళ్తే చుట్టూ సాంస్కృతిక కార్యక్రమాలు, హోమాలు, పూజల నిర్వహణకు అవసరమైన మండపాలు ఉండేలా ప్రణాళికలు రచించారు. 207 అడుగుల పొడవైన ప్రధాన మండపాన్నీ ఏర్పాటు చేయనున్నారు. అక్కడే ఓంకారేశ్వర మందిరం ఉంటుంది. ఇక, గర్భాలయ గోపురాన్ని 14 అడుగుల పొడవు, 14 అడుగుల వెడల్పు.. 64అడుగుల ఎత్తుతో ప్రత్యేకంగా నిర్మించనున్నారు. రామప్ప, యాదగిరిగుట్ట దేవాలయాల నిర్మాణంలో వాడిన రాతినే ఇక్కడా ఉపయోగించనున్నారు.

# గర్భిణీ స్త్రీలు శిశువుల ఆరోగ్యం సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్.





**వాస్తవ తెలంగాణ :** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 28): గర్భిణీ స్త్రీల శిశువుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ వైద్యశాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గర్భాదారణ సమయంలో ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా నెలవారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోనేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన గర్భసపూర్వ మరియు గర్భస పిండ ప్రక్రియ లింగ నిర్ధారణ ఎంపిక నిషేధం చట్టం 1994 చట్టంపై అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గర్భిణీ స్త్రీ కి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి గర్భిణీలను ముందుగానే గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు అందించాలని తెలిపారు. హై రిస్క్ గర్భిణీ స్త్రీలకు అవసరమైన లబోరేటరీ పరీక్షలు మందులు పోషకాహార సూచనలు అందించడంతోపాటు వారి వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. మాతృ మరణాలు శిశు మరణాలను తగ్గించడంలో ముందస్తు జాగ్రత్తలు అత్యంత కీలకమని పేర్కొన్నారు గ్రామస్థాయిలో పనిచేసే (ఏఎన్ఎంలు) గర్భిణీ స్త్రీలతో నిరంతరం సంబంధం కొనసాగిస్తూ అవసరమైన సమయంలో ఆస్పత్రులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు ప్రతినెల ఆరోగ్య పరీక్షలకు హాజరవుతున్నారా లేదా అన్న విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రత్యేకంగా గర్భధారణ సమయంలో లింగ నిర్ధారణ పరీక్షలు అక్రమ అబార్షన్లు నిర్వహించడం చట్ట వ్యతిరేకమని హెచ్చరిస్తూ జిల్లాలోని స్కానింగ్ సెంటర్ల మరియు ప్రైవేటు ఆసుపత్రులపై నిఘా ఉంచాలని అలాంటి అక్రమ చర్యలు చేపట్టినట్లు సమాచారం అందితే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. జిల్లాలో బాలికల నిష్పత్తి తగ్గుతున్న విషయంపై ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రస్తుతం వెయ్యి మంది బాలురకు 894 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. ఈ పరిస్థితి కొనసాగితే సమాజానికి నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసే ఆడబిడ్డల సంరక్షణకు కృషి చేయాలని మాతృ శిశు మరణాలు తగ్గించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవికుమార్,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ తార సింగ్, భీమ్లా నాయక్, ప్రోగ్రాం అధికారులు మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకోట లక్ష్మి మరణం పట్ల ప్రగాఢ సంతాపం



**వాస్తవ తెలంగాణ :** మార్చి 28 గుమ్మడిదల మండలం పటాన్ చెరువు ప్రతినిధి గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన కొత్తకోట శంకర్ గారి తల్లి లక్ష్మి గారు అనారోగ్యంతో మృతి చెందిన విషయం బాధాకరం. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. లక్ష్మి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# ఆర్థిక సాయం అందజేసిన సీజీఆర్



**వాస్తవ తెలంగాణ :** జిన్నారం మున్సిపాలిటీ పటాన్చెరువు ప్రతినిధి జిన్నారం మున్సిపల్ కేంద్రంలో ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈదగాని మల్లేష్ కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్పందించారు. వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి మంత్రి కి ఆహ్వానం



**వాస్తవ తెలంగాణ :** మార్చి 28 పటాన్ చెరువు మండలం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలో ఈ నెల తేదీ 29-03-2026 నుండి 02-04-2026 వరకు జరగబోయే శ్రీ మహా చండీ రుద్రయాగ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ని తెలంగాణ మినిస్టర్ క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిసి మహోత్సవంలో పాల్గొనాలని కోరుతూ పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గ్రామస్థులతో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

# పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు సూచించారు



**వాస్తవ తెలంగాణ :** వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి మార్చి 28 శనివారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా పర్యటించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం చీఫ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో డ్యూటీ రిజిస్టర్, ప్రశ్నపత్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం అదేవిధంగా మెడికల్ సిబ్బంది గురించి ఆరా తీసి అక్కడ ఉన్న మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో మంచినీటి సదుపాయంతో పాటు మందులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, చీఫ్ సూపరింటెండెంట్ రాజు, సిట్టింగ్ స్క్వాడ్ సుశీల్ కుమార్ తదితరులు ఉన్నారు.

# మాటల్లోనే.. సీజ్ ఫైర్!

## కొనసాగుతున్న దాడులు



- అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో 36మంది ఇరానీయన్లు మృతి
- ప్రతికారంగా సౌదీ అరేబియా ఎయిర్ పోర్టుపై బాంబుల వర్షం
- భారీగా ఆస్తి నష్టం.. అమెరికా ఆయిల్ రవాణా విమానం ధ్వంసం
- 10 మంది అమెరికన్ సైనికులకు గాయాలు

**వాస్తవ తెలంగాణ :** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో పశ్చిమాసియా అగ్నిగుండంలా మారుతోంది. ఇప్పటికే ఈ ప్రాంతంలో 29 రోజులుగా నరమేధం కొనసాగుతున్నది.. ఒకరిపై ఒకరు పట్టు సాధించాలని అత్యాధునిక ఆయుధ సంపత్తితో పోరు కొనసాగిస్తున్నారు.. ఒక వైపు శాంతి మంత్రం పటిస్తున్నా... దాడులు మాత్రం ఆగడం లేదు.. తాజాగా అమెరికా, ఇజ్రాయెల్ లో ఇరాన్ ఆర్మీ క్యాంప్ లపై జరిపిన దాడులలో 36 మంది ఇరానియన్ లు మరణించారు.. దీంతో ఇప్పటి వరకు ఇరాన్ లో మరణించిన వారి సంఖ్య 2144 కి చేరింది.. అలాగే వేల సంఖ్యలో గాయపడ్డారు.

### తిరగబడ్డ ఇరాన్ - సౌదీపై నిప్పుల వర్షం

తమపై జరిగిన దాడికి ప్రతికారంగా ఇరాన్ సౌదీ అరేబియాలోని అమెరికా సైనిక స్థావరంపై పణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ దాడిలో అమెరికాకు చెందిన భారీ యుద్ధ విమానాలు ధ్వంసం కావడమే కాకుండా, పలువురు సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. ఇరాన్ తన క్షిపణులు , మానవరహిత డ్రోన్లతో సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్ పై మెరుపు దాడి చేసింది. ఈ దాడిలో కనీసం 10 మంది అమెరికా సైనికులు గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అమెరికాకు చెందిన అత్యంత కీలకమైన ఇంధనం నింపే విమానాలు ఈ దాడిలో భారీగా దెబ్బతిన్నాయి. దీనికి సంబంధించిన శాటిలైట్ ఫోటోలు ఇప్పుడు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి.

### అమెరికా సైనికుడు మృతి

ఈ యుద్ధంలో అమెరికా తన సైనికులను కోల్పోతోంది. మార్చి 1వ తేదీన జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడిన ఆర్మీ సార్జెంట్ బెంజమిన్ ఎన్. పెన్నింగ్టన్ (26) చికిత్స పొందుతూ మరణించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ధృవీకరించింది. తాజా ఘర్షణల్లో ఇప్పటివరకు దాదాపు 13 మంది అమెరికా సైనికులు ప్రాణాలు కోల్పోగా, 300 మందికి పైగా గాయపడ్డారు. గాయపడిన వారిలో చాలామంది తిరిగి విధుల్లో చేరినప్పటికీ, 30 మంది పరిస్థితి ఇంకా ఆందోళనకరంగానే ఉందని సైనిక వర్గాలు చెబుతున్నాయి.

### ఇరాన్ అంతం ఖాయమన్న ట్రంప్

ఇరాన్ దాడులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇరాన్ తన పరిధి దాటుతోందని, ఆ దేశం పూర్తిగా



ధ్వంసం అయిపోయిందని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. రక్షణ కార్యదర్శి పీట్ హెగ్‌సెత్ కూడా మాట్లాడుతూ.. చరిత్రలో ఇంత త్వరగా ఏ దేశ సైన్యాన్ని అచేతనం చేయలేదని, ఇరాన్ కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అగ్రరాజ్యం తన సైనిక బలాన్ని ప్రయోగించి ఇరాన్‌ను నామరూపాలు లేకుండా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది ఇలా ఉంటే ఇరాన్ పదేపదే ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్ ను లక్ష్యంగా చేసుకోవడం వెనుక పెద్ద వ్యూహమే ఉంది. పశ్చిమాసియాలో అమెరికా ప్రాబల్యాన్ని తగ్గించడమే ఇరాన్ లక్ష్యంగా కనిపిస్తోంది.

## పుల్కల్ భారత్ గ్యాస్ గోదాం వద్ద వినియోగదారుల బారులు





**పుల్కల్/ వాస్తవ తెలంగాణ న్యూస్ మార్చ్ 28** పుల్కల్ మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ గోదాం వద్ద శనివారం ఉదయం వినియోగదారులు భారీగా బారులు తీశారు. ఉదయం 5 గంటలకే గ్యాస్ సిలిండర్లు వచ్చాయని సమాచారం అందడంతో సమీప గ్రామాల నుంచి మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో గోదాం వద్దకు చేరుకున్నారు. గ్యాస్ కొరత కారణంగా గత కొన్ని రోజులుగా సిలిండర్ల కోసం ఎదురుచూస్తున్న వినియోగదారులు తెల్లవారుజామునే వచ్చి క్యూలో నిలబడ్డారు. ఉదయం నుంచే గోదాం వద్ద భారీ రద్దీ నెలకొనడంతో కొంతసేపు తోపులాట పరిస్థితి కూడా ఏర్పడింది. సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని తెలిసిన వెంటనే మరింత మంది వినియోగదారులు అక్కడికి చేరుకోవడంతో బారులు మరింత పెరిగాయి. మహిళలు చిన్నపిల్లలతోనే గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది.గ్యాస్ సరఫరా క్రమంగా జరుగుతుండటంతో కొంతమంది వినియోగదారులు సిలిండర్లు పొందగా, మిగిలిన వారు తమ వంతు కోసం వేచి ఉన్నారు. గ్యాస్ సరఫరా నిరంతరం కొనసాగించాలని, ఇలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## మెదక్ పట్టణంలో 60 కెమెరాల ఏర్పాటు ప్రారంభించిన ఎస్పీ శ్రీనివాసరావు



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాల పాత్ర అత్యంత కీలకమని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులకు సమానమని ఆయన అన్నారు.మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మున్సిపల్ చైర్మన్, మాజీ చైర్మన్, కౌన్సిలర్ల సహకారంతో 60 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాల ప్రారంభోత్సవాన్ని జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. దొంగతనాలు, చోరీలు జరిగితే సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితులను సులభంగా గుర్తించి పట్టుకోవచ్చని చెప్పారు. ఇప్పటికే అనేక కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు కీలకంగా ఉపయోగపడినట్లు వెల్లడించారు. జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు. ప్రజల సహకారంతో మరింత భద్రత కల్పించడమే లక్ష్యమని చెప్పారు. ప్రతి కాలనీ, గ్రామంలో కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలపై నియంత్రణ సాధ్యమవుతుందని సూచించారు.దాతలకు జిల్లా ఎస్పీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, టౌన్ సీఐ మహేష్, ప్రజాప్రతినిధులు, దాతలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



## కొత్తకోట లక్ష్మి మరణం పట్ల ప్రగాఢ సంతాపం



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన కొత్తకోట శంకర్ గారి తల్లి లక్ష్మి గారు అనారోగ్యంతో మృతి చెందిన విషయం బాధాకరం. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గారు వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. లక్ష్మి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# పటిష్టంగా యాసంగి వరి ధాన్యం కొనుగోలు

## ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనాలి

### ధాన్యం కొనుగోలులో రైతులు దళారులను ఆశ్రయించ వద్దు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారుల ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సివిల్ సప్లై, వ్యవసాయ, పోలీస్, గ్రామీణ అభివృద్ధి, రెవెన్యూ, రవాణా, రైస్ మిల్లర్ అసోసియేషన్ యాజమాన్యాలతో యాసంగి వరి ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు లో రైతులు దళారులను ఆశ్రయించవద్దన్నారు. ప్రభుత్వశీ ఒక క్వింటాల్ ఏ గ్రేడ్ ధాన్యానికి 2,389 ,సాధారణ రకానికి 2,369 గా నిర్ణయించిందన్నారు. ఏప్రిల్ 1 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ప్రారంభించాలని పిలుపునిచ్చారు. యాసంగి సీజన్ కు 4’45’466 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడానికి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 413 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో ఐకెపి 154, పిఎసిఎస్ 224, డీసీఎంఎస్ 9, ఎఫ్ పి ఓ 26 , మొత్తం 413 కేంద్రాలు ప్రారంభం కానున్నాయి అన్నారు.రైతుల వద్ద ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటామన్నారు. ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. వడగండ్లు, అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సరైన తేమశాతాన్ని నమోదు చేసి, ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు. ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనలలో సమస్యల తలెత్తితే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డిఓ రమాదేవి, గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి... దేవ్ కుమార్.. జిల్లా సివిల్ సప్లై అధికారి. నిత్యానంద్ , సివిల్ సప్లై మేనేజర్. జగదీష్. ట్రాన్స్పోర్ట్ అధికారినీ.. శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సర్పంచుల శిక్షణ





**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి మార్చి 28** చౌటకూర్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులకు గత ఐదు రోజులుగా కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని మహిళా ప్రాంగణంలో నిర్వహించిన శిక్షణకు మండలంలోని 15 మంది సర్పంచులలు హాజరయ్యారు. ఈ శిక్షణలో పాల్గొన్న సర్పంచులకు పంచాయతీ పరిపాలన, గ్రామాలాభివృ ద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాలాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించడం, గ్రామ సభల నిర్వహణ, పంచాయతీ నిధుల వినియోగం, పారదర్శక పాలన, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అధికారులు వివరించారు. అదేవిధంగా స్వచ్ఛ గ్రామాల నిర్మాణం, తాగునీటి నిర్వహణ, పారిశుధ్యం, హరితహారం, సంక్షేమ పథకాల అమలు విధానాలు వంటి విషయాలపై సర్పంచులకు మార్గదర్శకాలు వివరించారని సర్పంచులలు పార్కల రాంరెడ్డి, చిన్నరోళ్లపాటి అనసూయరాజశేఖర్, నందింకటి రామచంద్రారెడ్డి, జైపాల్నాయక్, గొల్ల మల్లేశంలు తెలిపారు. గ్రామాభివృద్ధిలో సర్పచుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజలకు చేరువగా ఉండి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఈ శిక్షణ ముగింపు రోజున సర్పంచులకు సర్టిఫికెట్లను అందజేశారు.

## రోడ్ల పై పెండింగ్ పనులు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ..**రోడ్ల పై పెండింగ్ పనులు పూర్తి చేసి రోడ్డు ప్రమాదాలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ, మత్తు పదార్థాల నిర్మూలనపై సమావేశ నిర్వహించారు .. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్క వాహనదారుడు సకాలంలో క్షేమంగా ఇంటికి చేరాలన్నారు.రోడ్ల పై పెండింగ్ లో ఉన్న సి సి కెమెరాలు సిగ్నల్స్ విద్యుత్ దీపాలు సైన్ బోర్డులు, గుంతలు పూడ్చి పెండింగ్ పనులు లేకుండా చూడాలన్నారు.విద్యాసంస్థల్లో, కళాశాలలో రోడ్డు భద్రత నియమాల గూర్చి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ద్విచక్ర వాహనదారులకు జరుగుతున్నందున వాహన దారులు నియమాలు పాటించడం, హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం, రోడ్ల పై ఉన్న వివిధ సిగ్నల్, మార్కింగ్ గురించి తెలుసుకొని జాగ్రత్తగా ప్రయాణం చేయాలని సూచించారు. మత్తు పదార్థాలపై నిఘా పెంచాలన్నారు. మత్తుకు అలవాటు పడి యువకులు భవిష్యత్తు కోల్పోకుండా చూడాలన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలు నివారించవచ్చని, విద్యాలయాల్లో,మెడికల్ షాపుల్లో, పరిశ్రమలలో నిరతరం మత్తు పదార్థాలపై నిఘా పెట్టామన్నారు. మత్తు తో జీవితాలు చిత్తు అయిపోతాయన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా వైద్య అధికారి శ్రీరామ్, డి ఎస్పీ లు, మున్సిపల్ కమిషనర్లు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదల15వ వార్డులో వీధిదీపాల సమస్యకు పరిష్కారం



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో ఎదుర్కొంటున్న వీధిదీపాల సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.సుమారు 12 స్తంభాలకు కొత్తగా వీధి లైట్లు అమర్చేందుకు ఈరోజు వైర్లు బిగించే పనులు చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ ప్రమీల సమక్షంలో నిర్వహించారు. పనులను వారు దగ్గరుండి సమీక్షిస్తూ, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ రవీందర్, కౌన్సిలర్లు కత్తుల రమేష్, సురభి కుమార్ గౌడ్, శ్రీ చూర్ణం చక్రపాణి నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి సరెడ్డి గారి వెంకట్రాంరెడ్డి, శంకర్, ఆంజనేయులు ఫయాజ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సమావేశం



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని, అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, సమస్యలను గుర్తించారు. వీటికి సంబంధించిన నివేదికలను జిల్లా స్థాయి అధికారులకు పంపినట్లు సమావేశంలో తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఎంపిడిఓ ఉమాదేవి, తహసీల్దార్ పరమేశంలు సూచించారు. విద్యుత్, ఐకేపీ, ఆర్ డబ్ల్యూఎస్, వైద్య శాఖల మధ్య సహకారం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఐకేపీ ద్వారా స్వయం సహాయక సంఘాలకు అందే రుణాలు, శ్రీనిధి ఇతర ఆర్థిక సహాయం గురించి సమావేశంలో చర్చించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మహిళలకు మరిన్ని లబ్ధి చేకూర్చేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. కార్యక్రమంలో ఎంపీఓ దయాకర్ రావు, అధికారులు, సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం






**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ డివిజన్ పరిధిలోని రాయిలాపూర్ గ్రామంలో అమృత గారి నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని, ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు, పట్టణాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని,ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్, ఓబిసి సెల్ అధ్యక్షులు గువ్వరవిముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మురళీ గౌడ్,సత్తి రెడ్డి, గర్దాస్ నరేందర్,భూపాల్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మురళి గౌడ్, కార్తిక్ రెడ్డి,నవీన్ ముదిరాజ్ గారు,అర్జున్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప దైవ భక్తుడు ఎమ్మెల్యే జిఎంఆర్..

**పటాన్చెరు ఏపీఆర్ లో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ విశాలక్ష్మీ సమేత కాశీ విశ్వనాథ స్వామి, శ్రీ సీతా సమేత కోదండ రామచంద్రస్వామి ఆలయానికి 75 లక్షల భారీ విరాళం..**

**నేటి వరకు సొంత నిధులతో 210 కు పైగా దేవాలయాల నిర్మాణం..**

**ప్రతి ఒక్కరిలో భక్తి భావం , మతసామరస్యాన్ని పెంపొందించడమే మా లక్ష్యం ఎమ్మెల్యే జిఎంఆర్**





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** ఒక వైపు అభివృద్ధిలో మరో వైపు ఆధ్యాత్మికలో పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రతీకగా నిలుపుతూ నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. నియోజకవర్గంలో ఏ గ్రామంలోనైనా గుడి, మసీదు, చర్చి నిర్మిస్తే తన వంతు సహకారాన్ని అందిస్తూ ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంపొంది స్తున్నారు. తాజాగా..పటాన్చెరు ఏపీఆర్ లో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ విశాలక్ష్మీ సమేత కాశీ విశ్వనాథ స్వామి, శ్రీ సీతా సమేత కోదండ రామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి 75 లక్షల రూపాయల భారీ విరాళం అందించారు. శనివారం ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు 75 లక్షల రూపాయల విరాళానికి సంబంధించిన చెక్కులను ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మతాలు వేరైనా మనుషులందరూ ఒక్కటేనని.. మానవత్వం, ప్రేమ, శాంతి, మరియు సోదరభావం మతాల మూల సూత్రమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ధర్మాన్ని కాపాడుకుంటూ.. పరమత సహనాన్ని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే గత 20 సంవత్సరాలుగా పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 210 కి పైగా దేవాలయాలు, వందకు పైనా మసీదులు, ఆశిర్ఖానాలు, 30 కి పైగా చర్చిలు నిర్మించి పరమత సహనానికి ప్రతీకగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు.. దైవం పట్ల అచంచల విశ్వాసం, నిష్కామ కర్మ, మరియు క్రమశిక్షణతో కూడిన జీవనం ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంచుతాయని అన్నారు. కుల, మత, వర్గ విభేదాలను మర్చిపోయి, మానవుడిగా ప్రతి ఒక్కరూ సన్మార్గాన్ని అనుసరించడమే నిజమైన భక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చిన్న మధు, ప్రభాకర్, సందీప్ రెడ్డి, అశోక్, వెంకటేష్, రాజు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణలో బాగస్వాములు కావాలనుకుంటున్నారా.. అయితే ఇండియన్ ఆర్మీలో చేరండి..

**భారత సైన్యంలో అగ్నివీర్ నియామకాల కోసం 2027 రిక్రూట్మెంట్..**

**అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** భారత సైన్యంలో అగ్నివీర్ నియామకాల కోసం రిక్రూట్మెంట్ 2027 సంవత్సరానికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైందని, ఆసక్తి కలిగిన యువత ఇండియన్ ఆర్మీ అధికారిక వెబ్సైట్ జాయిన్ ఇండియన్ ఆర్మీ పోర్టల్ (www.joinindianarmy.nic.in) ద్వారా ఫిబ్రవరి 2026 నుండి 01 ఏప్రిల్ 2026 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు అని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందు అధికారిక నోటిఫికేషన్ను పూర్తిగా చదవాలని, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అలాగే, ఎంపిక ప్రక్రియలో రాత పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్షలు, వైద్య పరీక్షలు వంటి దశలు ఉంటాయని తెలిపారు.అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, దేశసేవలో భాగస్వాములు కావాలని సూచించారు. యువత శారీరక దారుఢ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిత్య వ్యాయామం, పరుగు, ఆరోగ్యకరమైన ఆహారం అలవాటు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తు విధానం, ఎంపిక ప్రక్రియ, పరీక్షల తేదీలు మరియు ఇతర పూర్తి వివరాల కోసం పై అధికారిక వెబ్సైట్ను సందర్శించగలరని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు.

**విద్యార్హతలు:**

అభ్యర్థులు 10వ తరగతి / మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

5 ప్రధాన విషయాలలో మొత్తం 45% మార్కులు ఉండాలి.

ప్రతి విషయానికి కనీసం 33% మార్కులు తప్పనిసరి.


**అర్హతలు:**

వయస్సు: 17½ నుండి 22 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఎత్తు: ప్రాంతానుసారం నిర్దేశిత ప్రమాణాలు వర్తిస్తాయి.

ఛాతి కొలత: కనీసం 77 సెం.మీ (విస్తరణతో 82 సెం.మీ వరకు).

# నృత్యాన్ని వేదిక ప్రభావితం చేస్తుంది నృత్యానికి, స్థలానికి మధ్య సంబంధాన్ని విశ్లేషించిన డాక్టర్ మల్లాది సంప్రీతి





**వాస్తవ తెలంగాణ న్యూస్:** నృత్యం యొక్క శారీరక సౌందర్యం నిర్మిత రూపంతో లోతుగా ముడిపడి ఉందని, ఇక్కడ వేదిక కొలతలు, అనుభవపూర్వక అమరికలు ప్రదర్శనను గణనీయంగా ప్రభావితం చేస్తాయని వివిధ రంగాలలో నిష్ణాతురాలు, కళాకారిణి డాక్టర్ సంప్రీతి మల్లాది వెల్లడించారు. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో 'అంతరిక్షంలోనా లేక వేదికపైనా? భారతీయ నర్తకుల ప్రదేశాల ప్రతిధ్వనులను అన్వేషించడం' అనే అంశంపై శనివారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు.తన ఉపన్యాసంలో, డాక్టర్ మల్లాది భారతీయ ప్రదర్శన సంప్రదాయాలపై తాను చేసిన విస్తృత పరిశోధన ఆధారంగా, నృత్యానికి, స్థలానికి మధ్య పరిణామం చెందుతున్న సంబంధాన్ని విశ్లేషించారు. ప్రాదేశిక సందర్భాలు శారీరక అభ్యాసాలను ఎలా రూపొందిస్తాయో, వాటిచే ఎలా ప్రభావితమవుతాయో ఆమె వివరించారు. ఈ క్రమంలో, వేదిక గురించిన సాంప్రదాయ అవగాహనను మించిన ఒక దృక్కోణాన్ని ఆమె అందించారు.వాస్తుపరమైన స్థలాలు చట్టబద్ధతను కల్పించే శక్తులుగా పనిచేస్తాయని, చారిత్రాత్మకంగా, నృత్యం, ప్రాదేశిక రూపకల్పనల సమ్మేళనం వాస్తుశాస్త్ర పరిణామంలో అంతర్భాగంగా ఉందని డాక్టర్ మల్లాది పేర్కొన్నారు. నృత్యం, ప్రదేశానికి సంబంధించిన భావనాత్మక, సాహిత్యపరమైన వ్యాఖ్యానాలు, జీవన, తాత్కాలిక ఆచరణలతో నిరంతరం సంభాషిస్తూనే ఉన్నాయన్నారు. ఇవి తరచుగా సంస్థాగత, ప్రభుత్వ ప్రయోజనాలతో ముడిపడి, వాటిచే నియంత్రించబడతాయని పేర్కొన్నారు.ప్రొసీనియం వేదిక దూరం, దృశ్యమానత, హావభావాలను పునర్ నిర్వచించినట్టే, సాంప్రదాయ సభలు కూడా ప్రదర్శకులను, ప్రదర్శనలను తీర్చిదిద్దిన సాంస్కృతిక సంరక్షకులుగా వాటి పాత్రను డాక్టర్ మల్లాది మరింతగా వివరించారు. ఈ చర్చను డిజిటల్ యుగానికి విస్తరిస్తూ, నేటి దృశ్యమానత అనేది అల్గారిథమిక్ విస్తరణ, దృశ్య ఆకర్షణ, పునరావృతమయ్యే స్వభావం, ప్లాట్ ఫామ్ సౌందర్యం వంటి వాటిచే ఎక్కువగా నియంత్రించబడుతోందని, తత్ఫలితంగా కొన్ని అత్యంత స్పష్టంగా కనిపిస్తుండగా, మరికొన్ని అట్టడుగున ఉండిపోతున్నాయని ఆమె గమనించారు. ఈ కార్యక్రమాన్ని లలిత, ప్రదర్శన కళల విభాగం సమన్వయకర్త డాక్టర్ వై. లలిత సింధూరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఆఫ్ లైన్, ఆన్ లైన్ (హైబ్రిడ్) పద్ధతిలో చురుకుగా పాల్గొన్నారు. ఇది ప్రదర్శన, ప్రాదేశిక అధ్యయనాల సంగమంతో బలమైన విద్యాపరమైన అనుబంధాన్ని ప్రతిబింబించింది.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**వాస్తవ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 28: మద్నూర్ మండలం పరిధిలోని శివారులో సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి, గ్రౌండింగ్ నిర్మాణ తీరు పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే, విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు కలిగిన ఉత్తమ విద్యా వాతావరణాన్ని కల్పించేలా స్కూల్ నిర్మాణం చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఈ ఈ సోషల్ వెల్ఫేర్ అధికారి అశోక్, డీఈఓ రాజు, ఎమ్మార్వో, ఎంపీడీఓ, సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు ఈ తనిఖీలో పాల్గొన్నారు.

# నూతనంగా సామాజిక నీటి శుద్ధి కేంద్రం ప్రారంభించిన సర్పంచ్

**వాస్తవ తెలంగాణ :** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 28): గ్రామ ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామంలో సండోజ్ (సీస్పార్) సహకారంతో ఏర్పాటు చేసిన గ్రామ సామాజిక నీటి శుద్ధి కేంద్రాన్ని శనివారం గ్రామ సర్పంచ్ గోపి పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, గ్రామ ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల సేవ కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉ ప సర్పంచ్ కాశన్నా గౌడ్, వార్డు సభ్యులు: యాదయ్య, జంగయ్య, అంజి, నవ్య, గణేష్ ముచపోతు, గడ్డం గణేష్.వి ఓఏ లు హేమలత,




అరుణ.యువజన నాయకులు: దేవేందర్ రెడ్డి, అఖిల్ రెడ్డి.గ్రామ సెక్రటరీ నిరంజన్.గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ విక్టర్ రెవెన్యు ఆద్వర్యం లో జిల్లాలోని ఫీల్డ్ ట్రైనర్స్‌కు లెవల్--1 శిక్షణా కార్యక్రమం 28.03.2026 నుండి 30.03.2026వరకు

**వాస్తవ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 28: ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ ఽ జిల్లా కలెక్టర్




ఆశిష్ సాంగ్వాన్, ఐఏఎస్ ఆదేశాల మేరకు సెన్సస్--2027కు సంబంధించిన దశ--1 గృహ జాబితా, గృహ గణన (హలో) కార్యక్రమం నిర్వహణకు సంబంధించి జిల్లాలోని ఫీల్డ్ ట్రైనర్స్‌కు శిక్షణా కార్యక్రమం ఇడొక్ లోని సమావేశ మందిరంలో శనివారం నిర్వహించడం జరిగింది. హైదరాబాద్‌లోని తెలంగాణ సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టరేట్ డైరెక్టర్ సూచనల మేరకు, రాష్ట్రవ్యాప్తంగా గృహ జాబితా ,గృహ గణన కార్యక్రమం 2026 మే 11 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో, జనాభా గణన 2027 పనులకు కేటాయించిన అధికారులకు ముందస్తు శిక్షణ ఇవ్వబడుతున్నదని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని ఫీల్డ్ ట్రైనర్స్‌కు లెవల్--1 శిక్షణా కార్యక్రమం 28.03.2026 నుండి 30.03.2026 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఇడొక్ సమావేశ మందిరంలో మూడు రోజులపాటు ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు కొనసాగుతుందని వెల్లడించారు.

# కామారెడ్డి జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహణ




**వాస్తవ తెలంగాణ :** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 28: జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ప్రారంభ సమావేశం కామారెడ్డి ప్రధాన జిల్లా న్యాయమూర్తి కోర్ట హాల్లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. చి. వి. ఆర్. ఆర్. వరప్రసాద్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ వివాదాలను స్నేహపూర్వకంగా పరిష్కరించేందుకు ఉత్తమ వేదికగా నిలుస్తాయని, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడంలో ఇవి అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా, ఆయన లీగల్ సర్వీసెస్ అథారిటీస్ చట్టం, 1987 (1995లో అమల్లోకి వచ్చినది) ప్రాముఖ్యతను వివరించి, మహాత్మా గాంధీ సిద్ధాంతాల ఆధారంగా లోక్ అదాలత్ ఏర్పాటయ్యాయని తెలిపారు. న్యాయ వ్యవస్థపై ఉన్న భారం తగ్గించడంలో , సామాజిక సామరస్యాన్ని పెంపొందించడంలో లోక్ అదాలత్ లు ముఖ్యమైన సాధనమని అన్నారు. గౌరవనీయులైన ప్రధాన జిల్లా న్యాయమూర్తి ఽ చైర్మన్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, కామారెడ్డి మార్గదర్శకత్వంలో శనివారం జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహించబడింది. కామారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద , ఎల్లారెడ్డి కేంద్రాలలో మొత్తం 8 లోక్ అదాలత్ బెంచ్‌లు ఏర్పాటు చేయబడ్డాయి.ఈ లోక్ అదాలత్‌లో సివిల్ వివాదాలు, రాజీ చేసుకునే క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, భూ వివాదాలు, ప్రామిసరీ నోట్ కేసులు, ఆస్తి వివాదాలు, కార్మిక సమస్యలు, ప్రీ–లిటిగేషన్ కేసులు విస్తృతంగా పరిష్కరించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ, లోక్ అదాలత్ రెండు పక్షాలకు లాభదాయకమైన (“విన్–విన్”) పరిష్కారం అందిస్తాయని, దీని ద్వారా సమయం, ధనం , మానసిక ఒత్తిడి తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ బంధువులు, స్నేహితులకు కూడా లోక్ అదాలత్ విధానం గురించి అవగాహన కల్పించాలని కోరారు. అదనపు కలెక్టర్ వి.విక్టర్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో ప్రీ–సిట్టింగ్ చర్చలు , మధ్యవర్తిత్వం (మేడియేషన్) ద్వారా వివాదాలు పరిష్కరించబడుతున్నాయని, ముఖ్యంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి శ్రీమతి టి. నాగరాణి గ సభకు స్వాగతం పలికి, లోక్ అదాలత్ ల ద్వారా ప్రజలకు అందుతున్న ఉచిత న్యాయ సేవల ప్రాముఖ్యతను వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, బ్యాంకు అధికారులు, ప్రభుత్వ శాఖలు అందించిన సహకారం కీలక పాత్ర పోషించింది. లోక్ అదాలత్‌లో రాజీకి వచ్చిన పక్షాలకు సెటిల్‌మెంట్ ఆర్డర్లు వెంటనే అందజేయబడినాయి. ఈ కార్యక్రమంలో డా. సుమలత (సీనియర్ సివిల్ జడ్జి), కె. సుధాకర్ (ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి), బి. దీక్ష (మొబైల్ మేజిస్ట్రేట్), చంద్రశేఖర్ (సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్), బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నందా రమేష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజగోపాల్ గౌడ్, ఎ.పి.పి.ఓ. రాజిని, సభ్యులు సిద్ధా రాములు, శంకర్ రెడ్డి, శివరాత్రి ప్రతాప్, శ్రవణ్ గౌడ్, సలీమ్, శబానా బేగం, జగన్నాథం, శ్రీధర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంథ్య నాయక్, సూపరింటెండెంట్లు భుజంగరావు, వెంకట్ రెడ్డి, చంద్రసేన్ రెడ్డి, ఖాన్, శ్రవణ్, పరా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, కామారెడ్డి అన్ని వర్గాల ప్రజలు లోక్ అదాలత్ లను వినియోగించుకొని త్వరిత, తక్కువ ఖర్చుతో కూడిన, శాశ్వత, స్నేహపూర్వక న్యాయ పరిష్కారాన్ని పొందాలని ఆకాంక్షిస్తూ, ఈ కార్యక్రమం విజయవంతానికి తోడ్పడిన అన్ని భాగస్వాములకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి..

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** అక్రమ మైనింగ్ పేరుతో తనపైన కేసులు నమోదు చేసి అర్ధరాత్రి అరెస్టు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని రాష్ట్ర అసెంబ్లీలో కడిగి పారేసి.. తనకు మద్దతుగా మాట్లాడిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు ని ´నివారం సాయంత్రం హైదరాబాదులోని ఆయన నివాసంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జి ఎం ఎస్ ఆర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలకు ఒక న్యాయం.. అధికార పక్షానికి మరో న్యాయం అందిస్తూ.. ద్వంద వైఖరిని అవలంబిస్తుందని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున పటాన్చెరు నియోజకవర్గ నుండి ఎమ్మెల్యే జిఎంఆర్ హ్యాట్రిక్ విజయాన్ని జీర్ణించుకోలేని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కక్షపూరిత చర్యలకు పాల్పడుతూ అక్రమంగా కేసులు బనాయిస్తూ మానసిక వేదనకు గురిచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజం నిప్పులాంటిదని.. ఏదో ఒక రోజు నిజం బయటపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్చెరు ప్రజలు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి, బిఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్యే జిఎంఆర్ నాయకత్వానికి పట్టం కట్టినప్పటికీ.. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. తమ కుటుంబానికి సంపూర్ణ మద్దతు అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, హరి, తదితరులు పాల్గొన్నారు.



# భక్తి భావాన్ని పెంపొందించేందుకే సాంస్కృతిక ప్రదర్శనలు

## తెలంగాణ సాంస్కృతిక యువజన శాఖ సలహా మండలి సభ్యులు అంతడుపుల నాగరాజు అలరించిన శ్రీ సీతారాముల కళోత్సవాలు



**వాస్తవ తెలంగాణ :** మార్చి 28,మందమర్రి టౌన్ ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించిందికి సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ సాంస్కృతిక శాఖ మండలి సలహాదారులు అన్నారు. శుక్రవారం శ్రీరామనవమిని పురస్కరించుకొని క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పట్టణంలోని యాపల్ లో గల శ్రీ కోదండ రామాలయం వద్ద నిర్వహించిన శ్రీ సీతారాముల కలోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటీ చైర్మన్ సంగార్తి సంతోష్ నటరాజ విగ్రహానికి పూలమాల వేశారు. మంచిర్యాల జిల్లా నృత్య కళా సమస్య సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రాకం సంతోష్ కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ సారధ్యం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్ బెల్టులో కళలకు కొదవలేదని ఈ ప్రాంత ప్రజలు కళలను ఎప్పుడు ఆదరిస్తారని ఆయన పేర్కొన్నారు. అనంతరం మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రముఖ గాయకుడు జంగిలి బాలకృష్ణ వినాయక శ్లోకంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమీక్ష ఆర్ట్స్ అకాడమీ పాలస బృందం ప్రదర్శించిన సీతా రామ కళ్యాణం, హారిక బృందం ప్రదర్శించిన రామ మీరా నృత్య రూపకం అభిజ్ఞ బృందం ప్రదర్శించిన భావములు భాసముల నృత్య రూపకం అలరించాయి. యూట్యూబ్ నృత్య కళాకారిణి అంజలి జానపద నృత్యం, ఆకట్టుకున్నాయి. జానీ బాయ్ ఆర్కెస్ట్రా బృందం కళాకారులు జంగిలి బాలకృష్ణ, ప్రసన్న, సాధనవేణి ప్రభాకర్, కవిత, సింగర్ పోలు సంపత్ లు పాడిన పాటలు ప్రేక్షకులను కట్టి పడేశాయి. అధ్యశ్రీ, సుదీక్ష, ఎస్.కె తాన్య, శ్రీ చరిత, హాసిని చేసిన నృత్యాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో యూట్యూబ్ స్టార్ ఉప్పులేటి రాజమౌళి, కాంగ్రెస్ యువ నాయకుడు రాయబారపు కిరణ్, ప్రముఖ రచయిత విత్తనాల శ్రీనివాస్, బైరం రాము, శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు బొద్దిరెడ్డి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొద్దున ఓం ప్రకాష్, కోశాధికారి అద్దూరి సాంబమూర్తి, వర్ష సంపత్, రాసపాక అశోక్, కొమ్ముశెట్టి తిరుపతి, పైడిపల్లి కుమార్, ఓదెలు, నూనె రవి, డాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్పల్లి మార్కెట్ యార్డ్ ను డంప్ యార్డ్ చేశారు క్లీన్ చేసేవరకు ఇక్కడే కూర్చుంటాం



**వాస్తవ తెలంగాణ న్యూస్/** బోయిన్పల్లి మార్కెట్ యార్డ్ ఇక్కడ ఉండబట్టి 24 ఏళ్ళు అవుతుంది. ఇక్కడికి రోజు పదివేల మంది కస్టమర్లు వచ్చి పోతుంటారు. సంవత్సరానికి 14 నుండి15 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే మార్కెట్ ఇది. గత తొమ్మిది నెలలుగా చెత్తను తీసుకువెళ్లే కాంట్రాక్టర్లు, టాయిలెట్స్ కడిగే కార్మికులకు డబ్బులు రాకపోవడం వల్ల వందల లారీల చెత్త పేరుకుపోయింది. ఆ మురిగిపోయిన కూరగాయల నుంచి వచ్చే దుర్గంధపూరితమైన నీళ్లు కాళ్ళ కిందకు వచ్చి పుండు పడిపోతున్నాయి.ఈ దుర్గంధపూరితమైన వాసన వల్ల కస్టమర్లు రావడం లేదు. మార్కెట్లో బిజినెస్ అంతా తగ్గిపోతుంది. మంత్రికి చెప్పినా, కమిషనర్ కి చెప్పినా ఈ సమస్య పరిష్కారం కాలేదు.ఇది కూరగాయల మార్కెట్ లాగా లేదు డంప్ యార్డ్ లాగా ఉంది. ప్రతినిత్యం రోగాలకు నిలయంగా ఉంది. మహిళ టాయిలెట్ కు వెళ్లాలంటే ఇంకో మహిళ కాపలా కాయాల్సి వస్తుంది. టాయిలెట్స్ కు నీళ్లు లేవు, డోర్లు లేవు అని మహిళలు చెబుతున్నారు.ఎంతో ఆరోగ్యపరంగా ఉండే ఈ మార్కెట్ యార్డ్ రోగాల నిలయంగా మారింది. ఇక్కడ కట్టిన వాటర్ ట్యాంక్ లో నీళ్లు లేవు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు, చెత్తను మోసేవారు లేరు. ఈ రోజు నేను వస్తున్నానని తెలిసి బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు తప్ప శాశ్వత పరిష్కారం దొరకలేదు. నేనిక్కడికి గంట రెండు గంటలు ధర్నా చేయడానికి రాలేదు.ఇక్కడ ఉన్న చెత్తంతా కూడా తీసేయాలి. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీన్ చేయించాలి.శాశ్వతంగా అండర్ గ్రౌండ్ వ్యవస్థ పని చేసేంతవరకు, మంచినీళ్లు వ్యవస్థ మెరుగుపరిచే వరకు, కుళ్లిపోయిన కూరగాయలతో బయోగ్యాస్ తయారు చేసే ప్లాంట్ పునరుద్ధించే వరకు, చెత్త కాంట్రాక్టర్లు డబ్బులు ఇచ్చి క్లీన్ చేసేంతవరకు, ఆరోగ్యవంతమైన మార్కెట్ ని చేసేంతవరకు నా ధర్నా కొనసాగుతుంది.



ఈ సమస్య మొత్తం పరిష్కారం అయ్యేంతవరకు ఇక్కడే ఉంటాను.సమస్య పరిష్కరించే వెళ్తాను. అవసరమైతే మార్కెట్ యార్డ్ ను రెండు రోజులు బందు పెట్టైన మొత్తం శుభ్రం చేయాలని కోరుతున్నాను.మహిళలు మాట్లాడే మాటలు ప్రభుత్వం వింటే సిగ్గుతో తలదించుకోవాలి. ఫ్యూచర్ సిటీ, మూసి ప్రక్షాళన, లక్ష కోట్లు పెట్టి హైదరాబాదును సుందరీకరంగా చేస్తానన్న మిస్టర్ రేవంత్ రెడ్డి, ఈ మార్కెట్ యార్డ్ ను సాఫ్ చేసే కాంట్రాక్టర్లకు, టాయిలెట్స్ కడిగే కాంట్రాక్టర్లకు, చెత్తను తీసే కాంట్రాక్టర్లకు నెలకు ఏడు లక్షల ఇవ్వలేక తొమ్మిది నెలలు అవుతుంది ఇంతకంటే సిగ్గుమాలిన తనం ఏమీ లేదు.కాంట్రాక్టర్ వెళితే 10 శాతం ఇస్తేనే సంతకం పెడతా అని చెబుతున్నారంటే నీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి. మీ సంపాదన...ఆ సంపాదనతో ఢిల్లీకి పంపించే ఆలోచన, అధికారం మీద ఉన్న ధ్యాస, బోయిన్పల్లి మార్కెట్ పైన లేదు అంటే సిగ్గుతో తలదించుకోవాలి. మీకు ఒక కళంకం ఇది. ఇంత ఆర్తనాదాలు, శాపనార్థాలతో, తిట్లతో, దుర్మార్గలతో మంత్రిగా కొనసాగడం కంటే రాజీనామా చేసి మాకు చేతకాదు అని చెప్పుకోవడం మంచిది. నేనిక్కడ ధర్నా చేస్తున్న. మీ కమిషనర్ను పంపిస్తావా, సెక్రెటరీ పంపిస్తావా...వెంటనే పంపించాలి. ఈ సమస్య పరిష్కారం చేయాలి లేకపోతే వేలాది మంది కార్మికులతో ఈ ధర్నా కొనసాగుతాదని హెచ్చరిస్తున్నాను.

# వృద్ధులపై దాడి చేసిన కేసులో నిందితుని అరెస్టు

**4½ తులాల బంగారం రికవరీ, వాహనం స్వాధీనం**
**ముసుగు ధరించి దాడి... 48 గంటల్లోనే నిందితుడు అరెస్ట్**
**ప్రత్యేక బృందాలతో వేగవంతంగా కేసు ఛేదించిన పోలీసులు**
**మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస్ రావు,**







**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు)** మెదక్ జిల్లా శంకరంపేట-ఆర్ మండలంలోని జంగరాయి గ్రామంలో వృద్ధ దంపతులపై పట్టపగలు దాడి చేసి దోపిడీకి పాల్పడిన సంచలన కేసును పోలీసులు ఛేదించారు. ఈ ఘటనలో నిందితుడిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి సుమారు 4½ తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం... జంగరాయి గ్రామానికి చెందిన తమ్మల నర్సింలు (48) ఫిర్యాదు మేరకు ఈ నెల 25న మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ముఖానికి ముసుగు ధరించి వారి ఇంట్లోకి చొరబడ్డాడు. ఇంట్లో ఉన్న వృద్ధ దంపతులు తమ్మల అంజయ్య (85), సావిత్రమ్మ (80)పై ఇనుప రాడ్డుతో దాడి చేసి, వారి ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను దోచుకెళ్లాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ కేసును సీరియస్గా తీసుకున్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు. సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారంతో నిందితుడిని గుర్తించారు. శనివారం (28న) ఉదయం 9 గంటలకు తూప్రాన్ బస్ స్టాప్ వద్ద వరిగే వెంకట నారాయణ (40)ను అదుపులోకి తీసుకున్నారు. ఇతడు నాగిరెడ్డిపేట మండలం, కామారెడ్డి జిల్లా వాసి కాగా, ప్రస్తుతం తూప్రాన్లో నివాసం ఉంటున్నాడు. నిందితుడి వద్ద నుంచి 2½ తులాల బంగారు పుస్తెల తాడు, 1½ తులాల గొలుసు, అర్ధ తులం బంగారు ఉంగరం, అలాగే నేరానికి వినియోగించిన ఎూ శూ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం సుమారు 4½ తులాల బంగారం రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో నిందితుడు అప్పులు తీర్చుకోవడం కోసం సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ దోపిడీకి పాల్పడినట్లు వెల్లడైంది. బాధితులు తనకు పరిచయం ఉన్న బంధువులేనని తెలిసినా, ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని గమనించి పథకం ప్రకారం నేరానికి పాల్పడినట్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో అదనపు ఎస్పీ మహేందర్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ సూచనలతో రామాయంపేట సీఐ వెంకట్ రాజా గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు కృషి చేసి కేసును ఛేదించాయి. కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించి ప్రశంస పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. ఇలాంటి ఘటనల నేపథ్యంలో ప్రజలు అపరిచితులపై నమ్మకం ఉంచకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం: పరమేశ్వర్ రెడ్డి

**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా చిలకనగర్ డివిజన్ పరిధిలోని న్యూ రామ్ నగర్ కాలనీకి సంబంధించిన రాధా రామ్ ఆరాధ్య అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని చిల్కానగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకిటి ఆగం రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మొలకలపల్లి రాజేష్ ముదిరాజ్ తెలియజేయడంతో...అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా ?50,000/ రూపాయలు మంజూరు చేయించి, శనివారం ఎల్ ఓ సి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాకారం లక్ష్మణ్ ఆకిటి ఆగం రెడ్డి ,రాజేష్ ముదిరాజ్, ఉపేందర్ రెడ్డి, గణేష్ నాయక్, కంది శ్రవణ్ రెడ్డి, బాలయ్య బాబు, కిషన్ నాయక్, విజయ్ కుమార్, గొరిగే మహేష్, రాజన్న, నాయక్, సర్ఫరాజ్,బాకారం అరుణ్, ధర్మేందర్ నాయక్, సుమన్ నాయక్ ,లో తదితరులు పాల్గొన్నారు.




# సోషల్ వర్కర్. డి. రఘు జన్మదిన కార్యక్రమల్లు





**వా స్త వ తెలంగాణా డైలీ న్యూస్ /**.పేదకమేల లో నాయకుల. మరియు స్థానికల మధ్య ఘనంగా జరగయ్. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతు. కార్యక్రమంమానికి హాజరై నను ఆశీర్వాదిభీన అందరికి పేరు పేరు న ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు. విశ్వనాధం. మహేందర్.ఏమ్. ర్.పి.ఎస్. నాయకులు శ్రీ కిషన్. బాబే దేర్. పీవీ. నర్సింహా జిల్లా అధ్యక్షులు. ఏ శ్రీకాంత్ కే పి సాంతోష్. డి.చందు. మరియు .ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్లో సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న విట్టల్ నాయక్



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా డివిజన్ పలు కాలనీలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. కాప్రా డివిజన్ పలు కాలనీలో ,కాప్రా యాదవ్ భాస్తి ,గాంధీ నగర్ ,న్యూ గాంధీనగర్ ,చెన్నా కేశవ్ స్వామి ఆలయం,శ్రీ రామ్ నగర్ కాలనీ ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



విట్టల్ నాయక్ పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కల్యాణం కోసం జరిగిన ఈ వేడుకలో పాల్గొనడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేస్తూ, ఆ సీతారాముల ఆశీస్సులు కాలనీ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. అన్న ప్రసాదం అందరికీ వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ ఓ కృష్ణమాచార్యులు, కుషాయిగూడ సి ఐ భాస్కర్ రెడ్డి, ఎస్ ఐ వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు టిల్లు యాదవ్,టి శ్రీహరి , కాలనీ అధ్యక్షులు,దేవాలయ కమిటీ, కాలనీవాసులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్స్ ను అక్రమ అరెస్టులను కండిచండి !!!

**ప్రజాపాలన పేరుతో దొరల పాలను కశీడిశీచండి!!!**
**కె. ఉన్ని కృష్ణన్, సహాయ కార్యదర్శి**
**సి. ఐ. టీ. యు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలి**

**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఆశ వర్కర్లు చలో హైదరాబాద్ శనివారం ధర్నా కు పోతుంటే, కుషాయిగూడ , మల్కాజ్గిరి బాలానగర్, సూరారం, షాపూర్నగర్, కేసర్, జవహార్ నగర్,షామీర్పేంట్, ఉప్పల్,అల్వాల్, మేడ్చల్,కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లోపెడుతున్నారు. కొంతమందిని మధ్య రాత్రి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో పెట్టినారు . ఈ అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన ఉద్యమాలు







ఆగిపోవు నీవు ఎంత అరెస్టు చేపిస్తే నీ ప్రభుత్వం అంతా తొందరగా కూలిపో తుంది అది గుర్తుం చుకో ఇప్పటికి రాత్రి 9 గంటల నుంచి వందలాది మందిని అరెస్ట్ చేసి ఆడవాళ్ళని చూడకుండా పోలి టేషన్లో పెట్టించినావు ఆశ వర్కర్ల గొంతెమ్మ కోరికలు ఏం కోరారు. లేదు మా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఫిక్స్డ్ వేతనం 18000 ఇస్తాం ఈ ఎస్ ఐ.పిఎఫ్ అన్ని సౌకర్యాలు కల్పిస్తాం మమ్మల్ని గెలిపించండి అని మా టెంట్ల దగ్గరికి వచ్చి మా కాళ్లు పట్టుకున్నావు ఇప్పుడేమో మమ్మల్ని తీసుకుపోయి పోలీస్ స్టేషన్లో పెట్టిస్తున్నావు ఓడలు ఉన్నంతసేపు ఓడ మల్లయ్య అన్నట్టుగా నీ ప్రభుత్వం వెళ్తున్నావు త్వరలోనే గుణపాఠం చెప్తాం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాను అని అన్నారు.

